# కాంపోజిట్ కోర్సు - తెలుగు

**తరగతి : 10)** **(గరిష్ఠ. మార్కులు : 70 )** **(సమయం : 3.15 ని॥లు**

---

**విద్యార్థులకు సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
2. ప్రశ్న పత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3.00 గ॥ల సమయం కేటాయింపబడినది.
3. భాషాంశాలకు సంబంధించిన అతి లఘు సమాధాన ప్రశ్నలకు జవాబులను ప్రధాన సమాధాన పత్రంలోనే రాయాలి. అంతేగాని ప్రశ్న పత్రంలోనే రాసి ప్రధాన సమాధాన పత్రంతో జతచేసి ఇవ్వకూడదు.
4. భాషాంశాలకు సంబంధించిన జవాబులను ఒకేచోట, వరుసక్రమంలో రాయాలి.
5. సమాధానాలు స్పష్టంగాను, సరళ వ్యావహారిక భాషలోను ఉండేటట్లుగా రాయాలి.

---

## I. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణం) (12 మార్కులు)

**1.** ఈ క్రింది పరిచిత ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి. **8 × 1 = 8**

అ) మిత్రుని మర్మము ఇతరులకు తెలుపరాదు. - గీతగీసిన పదానికి అర్థం రాయండి.

ఆ) పతిని సేవించుటయే వ్రతముగా కలది. - అనే వ్యుత్పత్త్యర్థంగల పదం రాయండి.

ఇ) నీరము జగతికి జీవనాధారము. - గీతగీసిన పదానికి రెండు పర్యాయపదాలు రాయండి.

ఈ) భగవంతుని చరణము ఆశ్రయణీయము. - గీతగీసిన పదానికి రెండు నానార్థ పదాలు రాయండి.

ఉ) మానవులు గౌరవం పొందాలి. గీతగీసిన పదానికి వికృతి పదం రాయండి.

ఊ) విద్యార్థులందరు శ్రీశైలం వెళ్ళారు. అక్కడి ప్రకృతి అత్యంత మనోహరంగా ఉంది. సూర్యోదయం కాగానే కృష్ణా నదిలో విహారం చేశారు. అందరు గుడికి వెళ్ళి దైవోపాసన చేశారు. సరభసోత్సాహంతో అందరు వెనుదిరిగారు. - ఈ వాక్యాలలో విసర్గసంధికి చెందిన సంధిపదాన్ని గుర్తించి రాయండి.

ఋ) నా అన్నదమ్ముడు పనిమీద నగరం వెళ్ళాడు. గీతగీసిన పదం ఏ సమాసమో గుర్తించి రాయండి?

ౠ) నేరం చేస్తే శిక్షపడుతుంది. - ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యము?

[ Turn Over

**2.** **ఈ క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన జవాబును గుర్తించి, ఆ జవాబును సూచించే పదాన్ని రాయండి.** **2 × 1 = 2**

అ) నక్రము విక్రమించె కరిపాదాక్రాంత నిర్వక్రమై – ఇందులోని అలంకారాన్ని గుర్తించి రాయండి. (     )

ఎ) యమకాలంకారం

బి) వృత్త్యానుప్రాసాలంకారం

సి) లాటానుప్రాసాలంకారం

ఆ) వెన్నెల – ఇది ఏ గణము? (     )

ఎ) 'జ' గణము

బి) 'భ' గణము

సి) 'త' గణము

**3.** **క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

అ) పునీతము

ఆ) తునాతునకలు

## II. అవగాహన – ప్రతిస్పందన. (20 మార్కులు)

**4.** **క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 5 = 5**

తనదేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్
తనదేహాత్మల నెత్తెఱంగున సదాతానట్లు ప్రేమించి, త
ద్ఘనతా వాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా
అనువౌబుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా! భక్త చింతామణీ!

**(లేదా)**

శివరాజంతట మేల్మొసుంగుఁ దెరలో – స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామనిఁ బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగఁ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ!"

**5.** **క్రింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

అల్పుడెప్పుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమా!

**ప్రశ్నలు :**

అ) అల్పుడు మాట్లాడే తీరు ఎలాంటిది?

ఆ) సజ్జనుడు ఏ విధంగా మాట్లాడుతాడు?

ఇ) కంచుమ్రోగునట్లు మ్రోగనిది ఏది?

ఈ) సజ్జనుడిని కనకంతో కవి ఎందుకు పోల్చాడు?

ఉ) ఈ పద్యం ఏ శతకం లోనిది?

**6. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

సనాతన భారతీయ సంస్కృతి విశిష్టమైనది. మన ఆచారవ్యవహారాలు, పటిష్టమైన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే తలమానికంగా నిలిచాయి. మనదేంలో కుటుంబజీవనం ఆదర్శవంతంగా ఉంటుంది. దేశంలో ఎన్నో భాషలు, మతాలు, కులాలు ఉన్నాయి. అయినా మనమంతా భారతీయులం. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ సంస్కృతిలోని ముఖ్య లక్షణం. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, ఆర్షధర్మాన్ని ప్రబోధిస్తున్నాయి. వ్యాసుడు రచించిన మహాభారతం పంచమవేదంగా కీర్తి పొందింది. శ్రీమద్రామాయణం ఉత్తమ కుటుంబ జీవన విధానానికి, మానవీయ విలువలకు ప్రతీకగా నిలుస్తుంది. బైబిల్, ఖురాన్ వంటి మతగ్రంథాలు ప్రజల్లో శాంతికాముకతను పెంపొందిస్తున్నాయి. సకల జనుల సౌభాగ్యమే తల లక్ష్యంగా భారతీయుడు జీవించాలి. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి సాయపడాలి. పేదల్లో దైవాన్ని దర్శింపగల ఉత్తమ సంస్కారాన్ని అలవరచుకోవాలి. మహనీయుల అడుగుజాడల్లో నడిచి ఆదర్శంగా జీవించాలి.

**ప్రశ్నలు :**

అ) ఏవి తలమానికంగా నిలిచాయి?

ఆ) మన దేశ సంస్కృతిలోని ముఖ్య లక్షణం ఏమిటి?

ఇ) పంచమవేదంగా కీర్తిపొందిన గ్రంథం ఏది?

ఈ) ప్రజల్లో శాంతి కాముకతను పెంచే మత గ్రంథాలు ఏవి?

ఉ) భారతీయుడు దేనిని తన లక్ష్యంగా చేసికొని జీవించాలి?

**7. క్రింది రామాయణంలోని వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి, ఆ కాండాల పేర్లను రాయండి.** **5 × 1 = 5**

అ) భరతుడు శ్రీరాముని పాదుకలకు పట్టాభిషేకం చేశాడు.

ఆ) విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల, అతిబల అనే మంత్రాలను ఉపదేశించాడు.

ఇ) మారీచుడు బంగారు జింకగా మారి సీతాపహరణకు సహకరించాడు.

ఈ) దశరథుడు పుత్రశోకంతో మరణించాడు.

ఉ) రామలక్షణులు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించారు.

## III. వ్యక్తీకరణ – సృజనాత్మకత. (38 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలు మించకుండా సమాధానాలు రాయండి. 9 × 2 = 18

8. వెన్నెల అందచందాలను చక్కగా ఆవిష్కరించిన 'వెన్నెల' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.

9. 'శతకం' అనే ప్రక్రియను వివరించండి.

10. పల్లెల బ్రతుకు చిత్రాన్ని ఆవిష్కరించిన బోయి భీమన్న గారిని గురించి రాయండి.

11. "మా ప్రయత్నం" అనే పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి.

12. ఆచార్య నాగార్జునుని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

13. 'సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు. దీంతో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు? వివరించండి.

14. తన చెప్పుడు మాటలతో కైక మనసును మార్చిన మంథర పాత్ర స్వభావాన్ని రాయండి.

15. రామలక్ష్మణులకు సకల శస్త్రాస్త్ర సంపత్తిని అందించిన విశ్వామిత్రుని పాత్ర స్వభావాన్ని రాయండి.

16. శ్రీరాముని సేవలో తరించిన లక్ష్మణుని పాత్ర స్వభావాన్ని రాయండి.

ఆ) క్రింది ప్రశ్నలకు పది వాక్యాలు మించకుండా వ్యాసరూప సమాధానాలు రాయండి. 4 × 5 = 20

17. 'మాతృభావన' పాఠ్యభాగం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని సొంతమాటల్లో విశ్లేషించండి.

(లేదా)

"స్త్రీ రత్నములు పూజ్యులు" అన్న శివాజీ మాటలను మీ సొంత అనుభవాల ద్వారా సమర్థించండి.

18. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి కారణాలను వివరించండి.

(లేదా)

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" – దీనిని సమర్థిస్తూ సొంతమాటల్లో రాయండి.

19. వాల్మీకి శ్రీమద్రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన తీరును వివరించండి.

(లేదా)

రావణుడు మారీచుని సహాయంతో సీతను అపహరించిన విధానం రాయండి.

20. మీ పాఠశాలకు ముఖ్య అతిథులుగా వచ్చిన స్త్రీ వాద రచయిత్రులను ఇంటర్వ్యూ చేయడానికి అనుగుణమైన ప్రశ్నావళిని రూపొందించండి.

(లేదా)

మీ ప్రాంతంలో జరిగిన దసరా ఉత్సవాల గురించి మిత్రునికి లేఖ రాయండి.